క్లుప్తంగా

28 నుంచి విశాఖలో విద్యా, వైజ్ఞానిక శిక్షణా తరగతులు

రాజంపేట టౌన్ : ఈనెల 28వ తేదీ నుంచి జూన్ 6వ తేదీ వరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విశాఖ నగరంలోని విజ్ఞాన్ లారా యూనివర్సిటీలో రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక శిక్షణా తరగతులను నిర్వహించనున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి రవికుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరేష్‌రెడ్డి నరసింహ తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఐటీఐలో శుక్రవారం వారు విద్య, వైజ్ఞానిక ప్రదర్శనల పోస్టర్లను విడుదల చేశారు. విశాఖలో జరిగే శిక్షణా తరగతులకు, ప్లీనరీ సమావేశాలకు విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రమణ, కార్తిక్, అఖిల్, గౌరీశంకర్, సాయి, హరి తదితరులు పాల్గొన్నారు.

చెత్తను సంపద కేంద్రాలకు తరలించాలి


సమావేశంలో మాట్లాడుతున్న డీపీఓ నాగరాజు

పుల్లంపేట : మండల వ్యాప్తంగా చెత్త నుంచి సంపదను తయారు చేసే కేంద్రాలను ఉపయోగంలోకి తేవాలని డీపీఓ నాగరాజు అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ఆయా పంచాయతీలలో సేకరించిన చెత్తను సంపద కేంద్రాలకు తరలించాలన్నారు. తద్వారా వర్మీకంపోస్టు ఎరువును తయారు చేయాలని సూచించారు. ఇంటిపన్ను వసూలు చేయాలన్నారు. మండలంలో అనధికారికంగా వేసిన లే అవుట్లను పరిశీలించి సంబంధిత యజమానులకు నోటీసులు ఇచ్చి, ప్రభుత్వానికి రావాల్సిన ఖజానాను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రకాశం, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

హక్కుల కోసం పోరాడేదే ఎర్ర జెండాలు

సిద్దవటం : కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసే ఎర్రజెండానే నేడు ప్రజల్లో ఉంటుందని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎన్.రవిశంకర్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని ఆటోస్టాండ్ వద్ద శుక్రవారం జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ నిరంతరం పేద ప్రజల పక్షాన, కార్మికుల పక్షాన నిలబడి పోరాటం చేసే, వారి హక్కుల కోసం పోరాటం చేసేది ఎర్రజెండాలని, ఎన్నో త్యాగాలతో తీసుకొచ్చిన ఎర్రజెండాను ప్రతి కార్మికుడు గుండెల్లో పెట్టుకోవాలన్నారు. మస్తాన్ బాషా, వెంకటసుబ్బయ్య, ఇమామ్ ఖాసిం, జయరాం, షఫీ, పుల్లయ్య, ఖాదర్‌వలి, ఆజామ్, రాజా, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

రాజంపేట : అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లె మండలం ఖానాపల్లెలో ఇంటి స్థలాల పట్టాలు, పుల్లంపేట మండల కొత్తపల్లెలో రోడ్డు సమస్యపైన శుక్రవారం రాజంపేట సబ్ కలెక్టరేట్ వద్ద సీపీఐ ఆధ్వర్యంలో సుమారు 150 మందితో నిరసన వ్యక్తం చేసి సబ్‌కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎంఎస్ రాయుడు, దొర్ల రాజశేఖర్, నాగమ్మ, శ్రీను కుమార్, నాగేశ్వరరావు, రాజంపేట సీపీఐ పట్టణ కార్యదర్శి సికిందర్, నరసమ్మ, ఖానాపల్లె, కొత్తపల్లె గ్రామస్తులు పాల్గొన్నారు.

డ్రోన్ పైలెట్లకు శిక్షణ

రాయచోటి టౌన్ : అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా మండలానికి ముగ్గురు చొప్పున 90 ఆర్బీకేలలో 90 డ్రోన్ పైలెట్లను నియమిస్తున్నట్లు అన్నమయ్య జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఇప్పటికే డ్రోన్ల వాడకం ఎక్కువ కావడంతోపాటు వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందన్నారు. వ్యవసాయ పనులకు కూలీల కొరత ఎక్కువగా ఉండటం వలన రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. అందుకోసం డ్రోన్ పైలెట్లు నిర్వహణపై పైలెట్లకు ఎన్జీ విశ్వవిద్యాలయం ద్వారా 12 రోజులపాటు శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. శిక్షణ కోసం వ్యవసాయ డిగ్రీ, వ్యవసాయ డిప్లమా, ఇంజనీరింగ్ డిప్లమా లేదా ఇంజనీరింగ్ విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. ఉత్సాహవంతులు శిక్షణకు రావాలని కోరారు.

సారా ఊట ధ్వంసం

ములకలచెరువు: ములకలచెరువు ఎస్ఈబీ సీఐ మల్లికకు ముందస్తుగా వచ్చిన సమాచారంతో శుక్రవారం పెద్దమండ్యం మండలంలో దాడులు నిర్వహించారు. బండికిందతాండ సమీపంలోని అటవీ ప్రాంతంలో నిల్వ ఉంచిన 200 లీటర్ల సారా ఊటను ధ్వంసం చేసి కేసు నమోదు చేసినట్లు సీఐ తెలియజేశారు.

విద్యార్థికి తీవ్ర గాయాలు

ములకలచెరువు: మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో విష్ణువర్ధన్ అనే విద్యార్థి గాయపడ్డాడు. వివరాల్లోకి వెళితే రాగిమానుపల్లికి చెందిన విష్ణువర్ధన్ సొంత పని మీద ములకలచెరువుకు వచ్చి బస్టాండ్‌లో నిలబడి ఉండగా ఓ వృద్ధుడు బైక్‌తో వేగంగా వచ్చి ఢీకొన్నాడు. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం మదనపల్లి ఆసుపత్రికి తరలించారు.

మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఫిష్ ఆంధ్ర పేరిట మత్స్యకారులకు ప్రోత్సాహం
- సంక్షేమ పథకాల వల్ల చేపల ఎగుమతి పుష్కలం


రాజంపేట: చేపల విక్రయ వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి


సిద్దవటం: జగనన్న కాలనీ లేఅవుట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మేడా

రాజంపేట : రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. మేడాభవన్‌లో శుక్రవారం ఫిష్ వాహనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మంచి పోషకాహారం అందుబాటులోకి తేవడానికి చేపలు, రొయ్యలను డొమెస్టిక్ మార్కెటింగ్ చేస్తున్నామన్నారు. సోమశిల బ్యాక్‌వాటర్ (ఒంటిమిట్ట) చేపలు, రొయ్యలు స్థానికంగా వినియోగం పెంచడం ద్వారా రైతులు, మత్స్యకారులకు నష్టాలు నివారించడానికి వీలవుతుందన్నారు. ప్రభుత్వం ఆక్వా రైతులు, మత్స్యకారుల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వలన చేపలు ఎగుమతి అవుతున్నాయన్నారు. ఏదైనా కారణాల వల్ల ఎగుమతులు తగ్గినప్పుడు రైతుల నష్టాల పాలవుతున్నారన్నారు. వ్యక్తిగత వ్యాపార సంస్థల నిర్వహణను మత్స్యశాఖ ప్రోత్సహిస్తోందన్నారు. ఫిష్ ఆంధ్ర పేరిట చేపల అమ్మకం కోసం ప్రధానమంత్రి సంపద యోజన, ఏపీ ప్రభుత్వం ప్రోత్సాహంతో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సబ్సిడీతో ఫిష్ వాహనాన్ని అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. కార్యక్రమంలో ఒంటిమిట్ట ఎంపీపీ గడ్డం జనార్దన్ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, జె.కృష్ణారావు యాదవ్, లక్ష్మీనరసయ్య, దాసరి పెంచలయ్య, సయ్యద్‌అమీర్, కౌన్సిలర్లు రమయాదవ్, కూండ్ల రమణారెడ్డి, సూరి, నందలూరు కో–ఆప్షన్ సభ్యుడు కలీం, సర్పంచ్ ఏకుల శ్రీనివాసులు, ఎంపీటీసీ బాబు, మత్స్యశాఖ డీడీ కెఎస్‌వీ నాగలింగాచారి, కడప ఎఫ్‌డీఓ కిరణ్ కుమార్, వీఎఫ్ఏ ఎం.ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మేడాకు అభినందనలు

హజ్ యాత్రకు వెళుతున్న హాజీలకు రూ.14.51కోట్లను వారి ఖాతాలో జమ చేసినందుకు ముస్లింలు ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డిని అభినందించారు. శుక్రవారం వారు మేడాభవన్‌లో ఎమ్మెల్యేను కలిసి హజ్ యాత్రికులకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి నిరూపించుకున్నారని ఎమ్మెల్యే ఎదుట హర్షం వ్యక్తం చేశారు.

ప్రతి పేదవానికి ఇల్లు ఉండాలి

సిద్దవటం : జగనన్న కాలనీలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి తెలిపారు. మండలంలోని ఉప్పరపల్లెలో వైఎస్ఆర్ జగనన్న కాలనీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను శుక్రవారం ఎమ్మెల్యే పరిశీలించారు. అధికారులు ఎమ్మెల్యేకు కాలనీ లేఅవుట్ ప్లానింగ్‌ను చూపించి, వివరించారు. అనంతరం ఎమ్మెల్యే లబ్ధిదారులతో మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కార్యక్రమాలను గురించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి.. కాలనీలో సౌకర్యాల కోసం ప్రజల చేతి నుంచి డబ్బులు ఖర్చు పెట్టించకుండా ప్రభుత్వం ద్వారా రూ.14 లక్షలు మంజూరు చేయించామన్నారు. ప్రతి పేదవానికి ఇల్లు ఉండాలనే సంకల్పంతో చిత్తశుద్ధిగా పని చేస్తున్నామన్నారు. కాలనీలో అన్ని వసతులను కల్పించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని లబ్ధిదారులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ శంకర్‌రావు, హౌసింగ్ ఇన్‌ఛార్జి ఏఈ చెన్నయ్య, సర్పంచ్ మేరువ బాలాజీ, మండల ఉపాధ్యక్షులు మేరువ మల్లేశ్వరి, బీసీ నాయకుడు ఈశ్వరయ్య, ఎంపీటీసీ సభ్యులు చంద్రశేఖర్‌రెడ్డి, శివయ్య, లక్ష్మిరెడ్డి, సర్పంచ్ చేపూరి ఓబయ్య, మాజీ సర్పంచ్‌లు కె.వి. సుబ్బయ్య, ఎం. సుబ్బారెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నాయకులు కె.సుబ్బారెడ్డి, నారాయణరెడ్డి, రావుల సుబ్బారెడ్డి, తుర్రా ప్రతాప్, నాగరాజ సింహారెడ్డి, కె. ప్రదీప్‌సాగర్, శ్రీరామదాసు వెంకట్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తంబెళ్లకు శుభాకాంక్షల వెల్లువ


వేణుగోపాల్‌రెడ్డి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

రాజంపేట టౌన్ : వైఎస్సార్‌సీపీ యువజన విభాగపు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తంబెళ్ల వేణుగోపాల్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఆయన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వేణుగోపాల్‌రెడ్డి అభిమానులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనతో కేక్ కట్ చేయించారు. కార్యక్రమంలో కటికె నాగరాజు, కటికె చంద్రశేఖర్, కటికె నాగేంద్ర, వల్లూరు వెంకటరమణారెడ్డి, బి.శ్రీనివాసులు, కె.ఓబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హజ్ యాత్రికులకు అండగా ప్రభుత్వం

రాయచోటి అర్బన్ : హజ్ యాత్రకు వెళ్లేవారికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని సర్కాజీ కార్యాలయంలో ముస్లిం మత పెద్దలు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి హాజరయ్యారు. సర్కాజీ, ముస్లిం, మతపెద్దలు మాట్లాడుతూ హజ్‌యాత్రకు వెళ్లే 1813 మందిపై పడే రూ.83వేలు అదనపు భారాన్ని భరించేందుకు సిద్ధపడి ఆమేరకు నిధులు విడుదల చేసిన సీఎం జగన్‌కు మైనార్టీలపై ప్రేమకు నిదర్శనమన్నారు.

ఎకో టూరిజం పనులను పరిశీలించిన శ్రీకాంత్‌రెడ్డి


పనులపై ఆరా తీస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రామాపురం : గువ్వలచెరువు ఘాట్ రోడ్డులో జరుగుతున్న ఎకో టూరిజం పనులను ప్రొటెస్ట్ అధికారులతో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పరిశీలించారు. మండలంలోని గువ్వలచెరువు ఘాట్‌లోని శివాలయం ఎదురుగా ఓల్డ్ పాలెస్టు బంగ్లా సమీపంలో జరుగుతున్న ఎకో టూరిజం పనులను, ట్రెక్కింగ్ స్పాట్ తదితర అభివృద్ధి పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గువ్వలచెరువు ఘాట్‌లో జరుగుతున్న ఎకో టూరిజం అభివృద్ధి పనులలో భాగంగా చిల్డ్రన్ పార్కు, వసతి గృహం, వాహనాల పార్కింగ్ తదితర అభివృద్ధి పనుల నిధులు మంజూరు చేయాలని అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ మధుసూదన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీషాకు ఫోన్ ద్వారా ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి కోరారు. ఆయనతో పాటు జిల్లా అటవీ శాఖాధికారి సందీప్‌రెడ్డి, మండల కన్వీనర్, మాజీ ఎంపీపీ గడికోట జనార్దన్‌రెడ్డి, జెడ్పీటీసీ వెంకటరమణ, మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి, మాజీ రెస్కో చైర్మన్ కృష్ణారెడ్డి, సర్పంచ్‌లు శివయ్య, రఘురాం, వెంకటరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు ఆదినారాయణరెడ్డి, నాయకులు శ్రీధర్‌రెడ్డి, ఎఫ్ఆర్‌ఓ బాల సుబ్రమణ్యం, ట్రైనీ ఎఫ్ఆర్‌ఓ కళావతి, డీఆర్‌ఓ ఓబులేసు, ఎఫ్ఎస్ఓ షకీర్, ఎఫ్‌బీఓ బాషా తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

రాయచోటి టౌన్ : ఆదరణ లేని నిరుపేద కుటుంబాల వారికి ముఖ్యమంత్రి సహాయనిధి కొండంగా నిలుస్తుందని ఎమ్మెల్యే జి.శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సీఎంఆర్‌ఎఫ్ నుంచి 8 మందికి మంజూరైన చెక్కులను అందజేశారు. గాలివీడు మండలం కొటకాడపల్లెకు చెందిన ఎ.అనసూయమ్మకు రూ.2.5లక్షలు, మదిరెడ్డి ఈశ్వర్‌రెడ్డికి రూ.6 లక్షలు, లక్కిరెడ్డిపల్లె బ్రాహ్మణ ఎర్రగుడికి చెందిన సి.రాజమ్మకు రూ.1 లక్ష, కోనంపేటకు చెందిన షేక్ ముస్తఫా వలికి రూ.5 లక్షలు, చిన్నమండెంపల్లె చెందిన పి.వెంకటరమణమ్మకు రూ.1.4 లక్షలు, కె.ఆకోర్ సుబ్బయ్యకు రూ. 2లక్షలు, రామాపురం మండలం నీలకంఠ్రావుపేటకు చెందిన గడికోట రామసుబ్బమ్మకు రూ. 2 లక్షలు, రాయచోటి రెడ్డివారిపల్లెకు చెందిన జరుగు రామ్మోహన్‌కు రూ.3.5 లక్షల విలువైన చెక్కులను బాధితులకు, కుటుంబ సభ్యులకు అందజేశారు.

ప్రభుత్వ ఆస్తుల రక్షణకు అడుగులు

రాయచోటి టౌన్ : ప్రభుత్వ ఆస్తుల రక్షణకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇతరుల ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకోవాలన్న జిల్లా కలెక్టర్ ఆదేశాలివ్వడంతో రెవెన్యూ సిబ్బంది కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని గుర్తించే పనిలో పడ్డారు. ఈ క్రమంలో శుక్రవారం ఆర్డీఓ రంగస్వామి, రాయచోటి తహసీల్దార్ ప్రేమంతకుమార్‌లు ఇద్దరు కలిసి రాయచోటి – గున్నికుంట్ల రోడ్డు సమీపానా ప్రైవేట్ వ్యక్తుల ఆధీనంలో ఉన్న 1.13 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఆ ప్రదేశంలో ప్రభుత్వ భూమి అని బోర్డు ఏర్పాటు చేశారు. అంతేకాకుండా జిల్లా కలెక్టర్ ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్న తరువాత దానిని కాపాడేందుకు రూ.10 లక్షల నిధులు మంజూరు చేయడంతో ఆ నిధులతో కంచె ఏర్పాటు చేస్తున్నారు. ఇలాంటి ప్రభుత్వ భూములను గుర్తించి స్వాధీనం చేసుకోవడంతోపాటు ఇతరుల నుంచి కాపాడేందుకు ఇలా కంచెను ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. పట్టణానికి దగ్గరగా ఉండటంతో పాటు ప్రభుత్వ కార్యాలయం నిర్మించేందుకు దానికి అనువుగా ఉండని ఇక్కడ ప్రభుత్వానికి అవసరమయ్యే భవనాల నిర్మాణాల కోసం ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వినీత్‌కుమార్, సర్వేయర్ రెడ్డప్ప, వీఆర్వో గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్లు ఈకేవైసీ చేసుకోవడంలో నిర్లక్ష్యం వీడాలి


మాట్లాడుతున్న ట్రెజరీ ఏటీఓ అమీనుద్దీన్

రాజంపేట : ప్రభుత్వ పెన్షనర్లు ఈకేవైసీ చేసుకోవడంలో నిర్లక్ష్యం వీడాలని రాజంపేట డివిజన్ సహాయ ఖజానా అధికారి సయ్యద్ అమీనుద్దీన్ అన్నారు. శుక్రవారం స్థానిక డివిజన్ ట్రెజరీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ పెన్షనర్లు ప్రతి ఒక్కరూ నేరుగా ట్రెజరీ కార్యాలయానికి వచ్చి ఈకేవైసీ చేసుకోవాలన్నారు. ఆధార్ కార్డు, ఫోన్ నెంబరు తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెన్షనర్ల సంఘం రాజంపేట తాలూకా అధ్యక్షుడు పిల్లి పిచ్చయ్య మాట్లాడుతూ ట్రెజరీలో పరిధిలో రెండు వేల మంది పెన్షనర్లు ఉన్నారన్నారు. ఇప్పటికే అనేకమంది ఈకేవైసీపై సరైన అవగాహన లేకపోవడం వల్ల ఈకేవైసీ చేయించుకోలేదన్నారు. ఈకేవైసీ చేసుకోవడంపై పెన్షనర్లు ఎటువంటి అందోళన చెందనవసరంలేదన్నారు. ఈనెల 23 తేదీ లోపు ఈకేవైసీ పూర్తి చేసుకోవాలన్నారు.

జగన్ హయాంలోనే రాయచోటి అభివృద్ధి

రాయచోటి : జగన్ ప్రభుత్వంలోనే రాయచోటి అభివృద్ధి దిశగా పయనిస్తుందని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటిలోని పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి ఇటీవల పెట్టిన సెల్ఫీ ఛాలెంజ్‌పై శ్రీకాంత్ రెడ్డి విలేకరుల సమావేశంలో స్పందించారు. నాడు – నేడు కింద పాఠశాలలు, ఆసుపత్రుల అభివృద్ధి, గ్రామాలకు రోడ్లు వేశామన్నారు. కొత్తగుర్తుగా జగనన్న కాలనీల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. వీటి ముందు నిలబడి సెల్ఫీలు తీసుకోవాలని టీడీపీ నేతలకు సూచించారు. వెలిగల్లు నుంచి గాలివీడు, ప్యారం పల్లె, గోపనపల్లెలకు వెలిగల్లు నీటిని అందిస్తున్నామన్నారు. రాయచోటిలో వంద పడకల ఆసుపత్రి, బస్టాండ్ విస్తరణ, రైతు బజార్, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు తదితర అభివృద్ధి పనులు కళ్లకు కట్టినట్లుగా కనబడుతున్నాయన్నారు. రూ. 1400 కోట్లు సంక్షేమ పథకాలను అందించామన్నారు. మీ హయాంలో ఎంత ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం సహకారంతో రాయచోటిని జిల్లా కేంద్రం చేసుకోగలిగామన్నారు. ప్రజలకు మంచి చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు.

చెరువు ఆక్రమణపై రైతుల ఆందోళన


సాగర్ చెరువు రెవెన్యూకు సంబంధం లేదని ఇరిగేషన్ శాఖకు సంబంధించిందని సమాధానం ఇచ్చారని రైతులు తెలిపారు. మండల ఇరిగేషన్ ఏఈకి ఆయకట్టు రైతులు ఫోన్ ద్వారా సమాచారం తెలియజేసినప్పటికి రేపు వస్తా..మరుసారి వస్తానంటూ కాలం గడిపేస్తున్నారని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

రామాపురం : మండలంలోని కల్పనాయిని చెరువు ఆక్రమణకు గురవుతుందని ఆయకట్టుదారు రైతులు ఆందోళన చెందుతున్నారు. సర్వే నెంబరు 96/5, 97లో 100 ఎకరాలు విస్తీర్ణంలో చెరువు ఉండగా ఇప్పటికే కేసం 20 ఎకరాల చెరువు ఆక్రమణకు గురైనట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలువురు రైతుల పొలాలకు వెళ్లాలంటే చెరువు మధ్యలో రస్తా చేసి ఆ రస్తా మధ్యలోని భూమిని ఆ గ్రామ రైతులు ఆక్రమణ చేసి పంటలు సాగుకు ఉపయోగించుకుంటున్నారు. ఈ విషయంపై రైతులు సంబంధిత అధికారులకు పలుమార్లు తెలియజేసినప్పటికి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జగనన్నకు చెబుదామని కార్యక్రమానికి ఫోన్ చేసి వివరించగా ఓ అధికారి ఫోన్‌లో మాట్లాడుతూ సంబంధిత రెవెన్యూ అధికారులకు సమాచారం అందించామని తెలిపినప్పటికీ, గ్రామ వీఆర్‌ఓ ప్రేమ్

ప్రజలకు మెరుగైన సేవలు అందించండి


సిబ్బందితో మాట్లాడుతున్న డీఎల్‌డీఓ నరసింహామూర్తి

ఓబులవారిపల్లె : ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని డీఎల్‌డీఓ నరసింహామూర్తి పేర్కొన్నారు. శుక్రవారం డీఎల్‌డీఓ మండలంలోని బోటుమీదపల్లి, బొమ్మవరం సచివాలయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో మాట్లాడుతూ అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా సిబ్బంది పనిచేయాలన్నారు. ప్రతి ఒక్కరూ సమయం పాటించాలన్నారు. రిజిస్టర్ నమోదు తప్పనిసరి అని సూచించారు. అర్జలు, అనర్హుల జాబితాను నోటీసు బోర్డులో ఉంచాలని ఆదేశించారు. జగనన్న కాలనీలలో పనులు వేగవంతంగా చేసేందుకు లబ్ధిదారులకు సహకరించాలన్నారు. అనంతరం సచివాలయంలోని రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయరావు, పంచాయతీ కార్యదర్శి బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ నిధులతో శ్మశాన వాటికకు బోరు


బోరు వద్ద ప్రార్థనలను చేస్తున్న ముస్లింలు

రాజంపేట రూరల్ : ముస్లిం శ్మశాన వాటికను మండల పరిధిలోని పెద్దకారంపల్లి పంచాయతీలో ఎంపీపీ పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడా, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులరెడ్డిల కృషితో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. శ్మశాన వాటికలో శుక్రవారం జెడ్పీ చైర్మన్ ఆకేపాటి సహకారంతో జెడ్పీ నిధులతో బోరు వేశారు. రూ.3 లక్షల అంచనాతో వేస్తున్న ఈ బోరు వద్ద ఖబరస్తాన్ డెవలప్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు ఎస్.జాఫర్‌వలీ ఆధ్వర్యంలో ముస్లిం మత పెద్దలు ప్రార్థనలు చేశారు. ప్రార్థనలు చేసిన వారిలో ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అలీఖాన్, కౌన్సిలర్లు న్యామతుల్లా, మున్నా, మతపెద్దలు నజీర్, షఫీవుల్లా, అబూబకర్, టైగర్ హుస్సేన్, సర్పంచ్ మౌలాలి, మునాఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు సద్వినియోగం చేసుకోండి


మాట్లాడుతున్న సర్పంచ్ నాగార్జునాచారి

వీరబల్లి (రాయచోటి టౌన్) : జాతీయ ఉపాధి హామీ పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మట్లి సర్పంచ్ నాగార్జునాచారి ప్రజలకు సూచించారు. శుక్రవారం మట్లి గ్రామ సచివాలయంలో ప్రజలతో గ్రామ సభను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే విధంగా పనులను చేపట్టాలని కోరారు. ఉపాధి హామీ పనుల ద్వారా ప్రతి పేదవానికి కుటుంబానికి జీవనోపాధి కల్పించే విధంగా ఉండాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఈసీ సూర్యప్రకాష్‌రెడ్డి, కార్యదర్శి రామాంజులు, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పకడ్బందీగా అంగన్‌వాడీ ఇంటర్వ్యూలు

రాజంపేట : రాజంపేట డివిజన్‌లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ నియామకాలకు సంబంధించిన ఇంటర్వ్యూలు శుక్రవారం సబ్‌కలెక్టరేట్‌లో సబ్‌కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ అధ్యక్షతన, సీడీపీఓ నిర్మల ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. రైల్వేకోడూరు, వీరబల్లి, సుండుపల్లె మండలాలకు చెందిన సీడీపీఓలు పాల్గొన్నారు. ఆయా మండలాల నుంచి పోస్టుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరయ్యారు.

భద్రకాళికి రాహుకాల పూజలు



రాయచోటి టౌన్ : భద్రకాళి అమ్మవారికి రాహుకాల పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శుక్రవారం ఆలయ పాలకమండలి చైర్మన్ పొలంరెడ్డి విజయ, ఆలయ ఈఓ డివి రమణారెడ్డిల ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు, అభిషేకాలు నిర్వహించి పూలు, బంగారు ఆభరణాలు, పట్టువస్త్రాలు, నిమ్మకాయల హారాలతో అలంకరించారు. అమ్మవారికి మహిళలు నిమ్మకాయలపై వత్తులను ఉంచి హారతులు పట్టారు.

త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

రాజంపేట రూరల్ : ప్రబోధానందం రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ ఆధ్యాత్మిక గ్రంథాలను ప్రబోధ సేవా సమితి నెల్లూరు కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రాజంపేట, పుల్లంపేట మండలాల పరిధిలోని పలు గ్రామాలలో ప్రచారం చేశారు. సర్వమతాలకు దేవుడు ఒక్కడేనని ప్రజలలో దైవ భక్తిని త్రైత సిద్ధాంత భగవద్గీత బోధిస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు డి. సురవాలి, సభ్యులు జి.నరసింహప్రసాద్, సోమశేఖర్, సునీల్, వెంకటరెడ్డి, కిరణ్, జ్ఞానేశ్వర్, ఆదినారాయణ, జ్యోతి, సునీత, పూర్ణిమ, సుమలత, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సుండుపల్లె(రాజంపేట) : మండలంలోని పెద్దగొల్లపల్లె, కోమిటిపల్లె, వానరాచపల్లె, తూర్పుపల్లె, వాలిగొండ్లపల్లె, చెరువుకిందపల్లె, బుర్రలదిన్నెలపల్లె, ఉప్పరపల్లె, వానరాచపల్లె బీడికి, కొలిమిమిట్ట గ్రామాల్లో శుక్రవారం ప్రబోధ సేవా సమితి పాదంకురం, చత్తలూరు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీతపై విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు, సభ్యులు పెంచల రత్నం, ప్రసాద్, పెంచల రత్నం, ఎస్‌కె సలీం , నాగమ్మ, మధు, రమణయ్య, ఓబులమ్మ, కొండలరావు, మాలకొండారెడ్డి, నారాయణ తదితర సభ్యులు పాల్గొన్నారు.

వలంటీర్లు నిజమైన జగనన్న సైనికులు

రైల్వేకోడూరు : వలంటీర్లు నిజమైన జగనన్న సైనికులని వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ మురళీరెడ్డి, ప్రభుత్వవిప్ కొరముట్ల ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు అవినీతి రహితంగా చేరవేస్తున్న వలంటీర్లు ప్రభుత్వానికి నిజమైన సైనికులన్నారు. జగనన్న ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. అవినీతి రహిత పాలన అందించడమే కాకుండా మీకు అందరికి తోడు నీడగా నిలుస్తున్న మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మీరంతా బాసటగా నిలవాలని, ఆయనకు మీ అందరి దీవెనలు, ఆశీర్వాదాలు అందజేయాలని, మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌ను చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నాగార్జున, సర్పంచ్ రంగలక్ష్మి, లక్ష్మీదేవి, రమణారెడ్డి, బత్తుల సుబ్రమణ్యం పాల్గొన్నారు.

ఆలయాలలో అమ్మవారికి పూజలు

రైల్వేకోడూరు అర్బన్ : మండలంలోని పలు అమ్మవారి ఆలయాలలో శుక్రవారం మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుండాలపల్లెలోని మారెమ్మ, బొజ్జవారిపల్లెలోని రేణుకా ఎల్లమ్మ, గంగమ్మ, రాఘవరాజపురంలోని గ్రామ దేవత, పట్టణంలోని శ్రీవాసవి ఆలయం, అమ్మవారిశాలల్లో మహిళలు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయాలలోని మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం భక్తుల చేత రాహుకాల పూజలు చేయించారు.